SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 09 మార్చి 2022

మహిళా సాధికారితే జనసేన పార్టీ లక్ష్యం

★క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా పనిచేసే మహిళలకు పెద్దపీట

★ఒక్క ఏడాది కష్టపడితే విజయం మనదే

★పార్టీ సిద్ధాంతాలు, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లండి

★శ్రీ పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని రాష్ట్రం కోరుకుంటోంది

★జనసేన అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మేలు

★మంగళగిరిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్

మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో స్వావలంబన సాధించేలా జనసేన పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు హామీ ఇచ్చారు. మహిళా సాధికారితే లక్ష్యంగా పార్టీ పని చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను నయానో భయానో ఏకగ్రీవం చేసుకోవాలన్న అధికార పార్టీ కుట్రలను భగ్నం చేసి, శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు ఆనాడు ఎన్నికల్లో ధైర్యంగా నిలబడి పోరాడింది మహిళలేనన్నారు. అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కడ వరకు వాళ్లు చేసిన పోరాటానికి హ్యాట్సాఫ్ చెప్పారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... " మహిళల ప్రాంతీయ కమిటీలు వేశాక జరుగుతున్న తొలి సమావేశం ఇది. రాష్ట్రాన్ని నాలుగు ప్రాంతాలుగా విభజించి నాలుగు రీజనల్ కమిటీలు వేశాం. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, కృష్ణా – పెన్నా, రాయలసీమ రీజనల్ కమిటీలను ఇప్పటి వరకు ఏర్పాటు చేశాం. తర్వాలోనే జిల్లా, మండల, గ్రామ కమిటీలను కూడా నియమిస్తాం. క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా పనిచేసే మహిళలను గుర్తించి రీజనల్, జిల్లా కమిటీల్లో నియమించాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదేశించారు. దానికి అనుగుణంగా కమిటీల్లో స్థానం కల్పిస్తాం.

★అధికార పార్టీ అబద్ధాలను ఎండగట్టాలి

తమది సంక్షేమ ప్రభుత్వమని వైసీపీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు. వారి సంక్షేమం ప్రచారానికి మాత్రమే పరిమితమైంది తప్ప... క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు చేరడం లేదు. మత్స్యకారుల సమస్యల అధ్యయనానికి ఇటీవల తీర ప్రాంతాల్లో పర్యటిస్తే అనేక సమస్యలు మా దృష్టికి వచ్చాయి. అర్హులైన చాలా మంది మహిళలకు పెన్షన్లు అందడం లేదు. తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. వేటకు వెళ్లి చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వడంలో కూడా ప్రభుత్వం అలసత్వం వహిస్తోంది. ఇన్ని సమస్యలు పెట్టుకొని గొప్పగా ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వ తీరును ఎండగట్టాలి. ప్రభుత్వ వైఫల్యాలపై వీర మహిళ విభాగం క్షేత్రస్థాయిలో పోరాటం చేయాలి. సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టి, ఒక మీడియా సమావేశానికే పరిమితమైతే ప్రభావం చూపలేము.

కొనసాగింపు 2వ పేజీలో...

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 09 మార్చి 2022



★రాజకీయాల్లో ఓర్పు కావాలి

సోషల్ మీడియాలో కించపరిచారనో, అవమానించారనో డీలా పడిపోవద్దు. రాజకీయ ప్రస్థానంలో ముందుకు వెళ్లాలంటే ఓర్పు చాలా అవసరం. బీఎస్పీ అధినేత్రి మాయవతి గారిని ఆదర్శంగా తీసుకోండి. పార్టీ గెలుపు కోసం ఆమె ఉత్తరప్రదేశ్ లోని ప్రతి గ్రామం కాలినడకన తిరిగారు. డోర్ టూ డోర్ కార్యక్రమాలు చేపట్టారు. అమరావతి మహిళా రైతులు అయితే దాదాపు 810 రోజులు ఉద్యమం చేశారు. లాఠీ దెబ్బలు తిన్నారు. అవమానాలు భరించారు. తమ బిడ్డల భవిష్యత్తు కోసం కేసులు కూడా ఎదుర్కొన్నారు. వీళ్లను మనం స్ఫూర్తిగా తీసుకోవాలి. ఏ రాజకీయ పార్టీకి వీర మహిళ విభాగం వంటి విభాగం లేదు. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, పార్టీకి మంచి పేరు తెచ్చేలా ధైర్యంగా ముందుకు దూసుకెళ్లండి. వ్యవసాయం గురించి మాట్లాడేటప్పుడు మహిళల గురించి ఎవరూ మాట్లాడరు. కానీ 80 శాతం మంది వ్యవసాయ కూలీలు మహిళలే. దానిని మనం గర్వంగా చెప్పుకోవాలి. మన దేశ రెవెన్యూ చూస్తే 73 శాతం వ్యవసాయం నుంచే వస్తుంది.

★ఆవిర్భావ సభలో అతివలకు ప్రత్యేక ఏర్పాట్లు

గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం ఇప్పటం గ్రామంలో ఈ నెల 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభకు చక చక ఏర్పాట్లు జరుగుతున్నాయి. అధ్యక్షుల వారి సూచనల మేరకు సభా ప్రాంగణంలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. వాళ్లకు సపరేట్ గా సీటింగ్ తో పాటు ఇన్ అండ్ ఎగ్జిట్ సపరేట్ గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. అలాగే టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నాం. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి కట్టుబడి వీరమహిళ విభాగం ముందుకు వెళ్లాలి. శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తేసే మేలు జరుగుతుందని అన్ని వర్గాలు భావిస్తున్నాయి. అధ్యక్షుల వారిని బలపరిచేలా మనం క్షేత్రస్థాయిలోకి వెళ్లి పనిచేద్దాం. కేవలం ఒక్క సంవత్సరం కష్టపడి సమష్టిగా పనిచేస్తే చాలు.. మనం కోరుకునే నాయకుడిని అధికార పీఠంపై నిలబెట్టవచ్చని" అన్నారు.

★ మహిళా రైతులకు సత్కారం

అంతకు ముందు మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. జనసేన పార్టీ వీరమహిళా విభాగం ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. స్ఫూర్తి ప్రధాతలైన మహిళా మణులు.... ఆంధ్రుల అన్నపూర్ణమ్మ శ్రీమతి డొక్కా సీతమ్మ, సెయింట్ మథర్ థెరీసా, శ్రీమతి సావిత్రిబాయి పూలే, శ్రీమతి ఝాన్సీలక్ష్మీ బాయిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీమతి అనూషానాయుడు బృందం కూచిపూడి నృత్యం ఆహుతులను అలరించింది. అమరావతి రాజధాని ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేస్తున్న మహిళా రైతులు శ్రీమతి నంబూరి రాజ్యలక్ష్మి, శ్రీమతి కొవ్వాడ అన్నపూర్ణ, ప్రముఖ వయోలిన్ విద్వాంసురాలు శ్రీమతి బండమూడి సుమతిలను జనసేన పార్టీ వీర మహిళా విభాగం సత్కరించింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు శ్రీమతి ఆకేపాటి సుభాషిణి, శ్రీమతి ఘంటా స్వరూప, శ్రీమతి పొలాసపల్లి సరోజ, శ్రీమతి ప్రియా సౌజన్య, సంయుక్త కార్యదర్శి శ్రీమతి పోతిరెడ్డి అనిత, శ్రీకాళహస్తి ఇంచార్జ్ శ్రీమతి కోట వినూత, వీరమహిళా విభావం రీజనల్ కమిటీ సభ్యులు శ్రీమతి ప్రియా సౌజన్య, శ్రీమతి కాట్నం విశాలి, శ్రీమతి కడలి ఈశ్వరి, శ్రీమతి చల్లా లక్ష్మి, శ్రీమతి షేక్ మొహమ్మద్ హసీనా బేగమ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పిఏసి చైర్మన్ తో జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి, జిల్లా ప్రెసిడెంట్ కొటికలపూడి గోవిందరావు ఆధ్వర్యంలో 14 వ తారీకున జరగబోయే కానీ మన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి పిఏసి చైర్మన్ మనోహర్ తో చర్చించటం జరిగింది. అలాగే పోలవరం నియోజకవర్గంలో సమస్యలపై ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీను, సిరి బాలరాజు, రెడ్డప్ప నాయుడు, విజయవాడ రామచంద్రం, జిల్లా నాయకులు కరాటం సాయి, గడ్డమణుగు రవికుమార్, కనకరాజు సూరి పాల్గొనడం జరిగింది.

శ్రీ గోపాల గౌడ గారి మాటలు నాకు బలాన్ని ఇచ్చాయి – పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: అణచివేయబడిన వారి పట్ల సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ గోపాల గౌడ గారు చూపిన ప్రేమ మరియు అంకితభావం కారణంగా ఆయన అంటే నాకు ఇష్టం మరియు గౌరవం.

రాజ్యాంగం కల్పించిన హక్కుల మీద వారి సూచనలు దౌర్జన్యాలపై పోరాటం చేసేందుకు నన్ను బలపరిచాయి. ఆయన మాటలు నాకు ఎంతో బలాన్ని ఇచ్చాయి అని పవన్ కళ్యాణ్ గారు ట్విట్టర్ ద్వారా తెలిపారు.

మీతో మీ కార్పొరేటర్ పదహారవ రోజు

శతఘ్ని న్యూస్: విశాఖ, అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో మంగళవారం మీతో మీ కార్పొరేటర్ సమస్యలపై కలసి పోరాడదాం అనే కార్యక్రమంలో భాగంగా పన్నెండవ రోజుకి బంగారమ్మ మెట్ట, 33వ వార్డు ప్రాంతంలో ప్రతి ఇంటింటికి వెళ్లి వారి యొక్క సమస్యలు తెలుసుకొని.. 438 ఇల్లులు సర్వే చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం నాయకులు గోపికృష్ణ(జికె) పర్యవేక్షణలో నిర్వహించబడింది, నాతో పాటు జనసైనికులు, వీరమహిళలు వచ్చి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని దక్షిణ నియోజకవర్గం జివిఎంసి ఫ్లోర్ లీడర్ జనసేన పార్టీ 33వ వార్డ్ కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి అన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 09 మార్చి 2022



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో శ్రీమతి మాకినీడి శేషుకుమారి

శతఘ్ని న్యూస్: మంగళగిరి, 8వ తారీఖున మంగళగిరి జనసేన పార్టీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో.. పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి.

"// సృష్టికర్త ఒక బ్రహ్మ అతడిని సృష్టించినది ఒక మహిళ //

ఈ సృష్టికి మూలకారణం స్త్రీ, స్త్రీ లేనిదే ప్రపంచం లేదు. సహనం, ధైర్యం,సాహసం వంటి ఎన్నో గొప్ప లక్షణాలు కలిగినటువంటి వ్యక్తులను తీర్చిదిద్దే మహిళ. నేటి సమాజంలో మహిళలకు ఉన్నత స్థానం కల్పించి, స్త్రీలపై జరుగుతున్న టువంటి ఆకృత్యాలకు కట్టుదిట్టమైన చట్టాలను కఠినంగా అమలు చేసిన రోజే నిజమైన మహిళా దినోత్సవం. రాబోయే రోజుల్లో అటువంటి మహిళా దినోత్సవాలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మహిళా మూర్తులందరికీ అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో.. జనసేన పార్టీ గోదావరి రీజనల్ కో-ఆర్డినేటర్ చల్లా లక్ష్మి, చిత్రాడ ఎంపిటిసి దూలపల్లి రత్నం, కందరాడ ఎంపీటీసీ పిల్లా సునీత, కేతినీడి గౌరీ నాగలక్ష్మి, పిల్లా రమ్య జ్యోతి, అనంతలక్ష్మి, సి.హెచ్ శిరీష పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు - గుడివాక శేషుబాబు

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ గుడివాక శేషుబాబు గారి అధ్యక్షతన జనసేన పార్టీ కార్యాలయం – అవనిగడ్డ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ వీర మహిళలు అయిన వేకనూరు సర్పంచ్ తుంగల శ్రీలక్ష్మి, మోదుమూడి సర్పంచ్ బచ్చు బేబీ, అవనిగడ్డ సర్పంచ్ అభ్యర్థి నాదేళ్ళ ప్రమీల, వార్డ్ మెంబర్లు మునిపల్లి శ్రీలక్ష్మి,గరికపాటి లక్ష్మీ, మత్తి శివ పార్వతీ లను సన్మానించుకోవడం జరిగింది..!

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై & శేషుబాబు గారి నాయత్వములో పార్టీని మరింత బలోపేతం చేయు దిశగా తనవంతు కృషిని అందించుటకు గానూ సోదరి శ్రీమతి బచ్చు కృష్ణ కుమారి పార్టీలో join అవగా – కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది..!

సీనియర్ నాయకులు రాయపూడి వేణుగోపాల్ గారు :

★ మహిళా దినోత్సవం యొక్క అవశ్యకతను వివరించి – పార్టీకి మహిళలే బలం అని, పవన్ కళ్యాణ్ గారు మహిళలకు పార్టీలో పెద్ద పీట వేస్తున్నారు అని సోదరి శ్రీమతి బచ్చు కృష్ణకుమారి చేరిక పార్టీకి మరింత బలాన్ని సమకూరుస్తుంది అని చెప్పడం జరిగింది..!

ఈ కార్యక్రమంలో MPTC బొప్పన భాను , అశ్వారావుపాలెం ఉప సర్పంచ్ యక్కటి నాగరాజు, బచ్చు వెంకట నారాయణ, బచ్చు శ్రీహరి, బచ్చు రఘునాథ్, రాజనాల వీరబాబు, భోగిరెడ్డి నాగేశ్వరరావు, తోట వీరాంజనేయులు,వాల్మీకి, నరేష్ కమతం, మత్తి సుబ్రమణ్యం, మావూరి కృష్ణయ్య, బొప్పన పృథ్వి, అడపా ప్రభాకర్(సన్ని), కోసూరు అవినాష్, తుంగల నరేష్, కమ్మిలి వేణుబాబు, కమ్మిలి సతీష్, పప్పుశెట్టి శ్రీను,గౌస్ కాటమ, అంకరాజు,నాగరాజు,రాజేష్,రవి, గుగ్గిలం అనిల్ – తదితరులు పాల్గొన్నారు.

కడపజిల్లా జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశం

శతఘ్ని న్యూస్: కడపజిల్లా జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన త్రిసభ్యకమిటీ సభ్యులైన రాష్ట్రకార్యదర్శి మరియు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముఖరంచాన్, కడప నియోజకవర్గ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ మరియు కోడూరు నియోజకవర్గ నాయకులు రాష్ట్రకార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రాయచోటి ఇంచార్జ్ హసన్ బాషా కోడూరు ఇంచార్జ్ బోనాసి వెంకటసుబ్బయ్య మరియు జనసైనికులు వీరమహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖరంచాన్ కార్యకర్తలను ఉద్దేశించి మొదటగా జనసేన పార్టీ లోని వీరమహిళలకు మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ప్రస్తుతం గత వారం రోజులుగా జరుగుతున్న క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడుతూ లింకులు తీసుకుని సభ్యత్వాలను ఘనంగా పూర్తి చేసిన కార్యకర్తలను నాయకులను అభినందించారు. రానున్న మార్చ్14 ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను తెలుపుతూ కార్యక్రమానికి హాజరవ్వబోయే జనసైనికులకు, వీరమహిళలకు నాయకులకు దిశానిర్దేశం చేసారు.

రాజవరంలో గడప గడపకు జనసేన

శతఘ్ని న్యూస్: రాజనగరం, నియోజవర్గం మేడ గురుదత్త ఆదేశాల మేరకు మంగళవారం కోరుకొండ మండలం కన్వీనర్ మండపాక శ్రీను గాదరాడ యూత్ అధ్యక్షులు గళ్ళ సతీష్ కోరుకొండ, గాదరాడ మరియు నరసాపురం కొనపూర్ నుంచి జనసైనికులు కలిసి రాజవరం గ్రామం డోర్ టు డోర్ పాదయాత్ర చేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు వివరించడం జరిగింది. రాజవరం గ్రామ ప్రజలు పాదయాత్రలో చురుకుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 09 మార్చి 2022



గోవిందపురం గ్రామంలో జనంకోసం జనసేన 90వ రోజు

శతఘ్ని న్యూస్: జగ్గంపేట, జనంకోసం జనసేన 90వ రోజు జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర గడప గడపకు తిరుగుతూ జనసేన సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

ప్రపంచపటంలో భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేసే క్రీడాకారులను పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ప్రోత్సాహిస్తారు

*పార్టీ రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, వడ్రాణం మార్కండేయ బాబు



శతఘ్ని న్యూస్: గుంటూరు సిటీ, క్రీడలలో అద్భుతమైన ప్రతిభ చూపిన క్రీడాకారులను పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ప్రోత్సాహిస్తారని, దానికి నిదర్శనమే రషీద్ కి ఆర్థిక సాయం అందించడం అని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ వడ్రాణం మార్కండేయబాబు తెలిపారు. పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సెలెన్స్" ఛారిటబుల్ ట్రస్ట్ తరపున పవన్ కళ్యాణ్ ఆర్థిక సాయంగా ప్రకటించిన రూ.2,00,000/- లక్షల రూపాయల చెక్కును గుంటూరులోని రషీద్ నివాసానికి వెళ్ళి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు, రాష్ట్ర చేనేత విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య, పార్టీ సీనియర్ నాయకులు చింతా రేణుకారాజు అందజేశారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ త్వరలోనే గుంటూరులో రషీద్ కుటుంబాన్ని కలుస్తానని పవన్ కళ్యాణ్ గారు పంపిన సందేశాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు కొరిటిపాటి ప్రేమ్ కుమార్, ఆకుల వీరరాఘవయ్య, విష్ణుమొలకల ఆంజనేయులు, బిట్రగుంట శ్రీనివాస్, కల్లగంటి త్రిపుర, దళవాయి భార్గవ్, డేగల వెంకటేశ్వర రావు, బండి రామప్రభు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు మరణించిన విద్యార్థి కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చిన బాబు పాలూరు

శతఘ్ని న్యూస్: కురుపాం నియోజకవర్గం, కొమరాడ మండలం దలయ్యపేట గ్రామానికి చెందిన మంతిని రంజిత్ కుమార్ అనే విద్యార్థి మొన్న కురుపాం ప్రభుత్వ వసతి గృహంలో పాము కాటుకు గురయ్యి మరణించడం జరిగింది. ఆ విద్యార్థి కుటుంబాన్ని రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు మరియు పార్వతీపురం కురుపాం నియోజకవర్గాల నాయకులు, జనసైనికులు పరామర్శించడం జరిగింది. ఆ కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని బాబు పాలూరు భరోసా ఇవ్వడం జరిగింది.

రాజోలు జనసేన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: రాజోలు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనసేన వీరమహిళల ఉలిశెట్టి అన్నపూర్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో విజయం సాధించిందిన ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్ లను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజోలు ఎంపిటిసి దార్ల కుమారి లక్ష్మి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజోలు జనసేన పార్టీ మండల అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాసరావు పాల్గొని వీరమహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కాట్నా రాజు, రావురి నాగబాబు, సాదనాల నాగలక్ష్మి, చింతా వీరమణి, పాటి సుదా, సుంకర కృష్ణ కుమారి, ఉలిశెట్టి వేణు, అశం ఆదిలక్ష్మి, ఆకుల మహాలక్ష్మి, సుర్యవతి, నాగమణి, శాంతి మరియు జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

జీడిగుప్ప పంచాయతీలో జోరుగా కొనసాగుతున్న క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: రంపచోడవరం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తలపెట్టిన క్రియాశీలక సభ్యత్వం ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో మండలం జీడిగుప్ప పంచాయతీ నుండి క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, ఉపాధ్యక్షులు కనుగల శ్రీనివాసరెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్.జి.ఆర్ పురం గ్రామ సమస్యలపై చర్చించిన జనసేన

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం, ఎన్.జి.ఆర్ పురం పంచాయతీ గ్రామ నాయకులు, జనసైనికులు వచ్చి ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు శ్రీమతి సయ్యద్ కాంతిశ్రీ ని కలిసి గ్రామపంచాయతీ సమస్యలు గురించి కాంతిశ్రీ కి తెలియజేసారు. అలాగే మత్స్యకారుల సమస్యలు గురించి పూర్తి స్థాయిలో వివరించారు. శ్రీమతి కాంతిశ్రీ మాట్లాడుతూ... కొన్ని రోజుల్లో మీ పంచాయతీ పర్యటనకు వస్తానని అన్నారు. అలాగే ఆ సమస్యలను పూర్తి స్థాయిలో తెలుసుకుంటాను. తెలుసుకొని సమస్య పరిష్కారం అయ్యే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్దామ అన్నారు. అని జనసైనికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కాకర్ల బాబాజీ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 09 మార్చి 2022



పిఏసి చైర్మన్ నాదెండ్ల ను కలిసిన ఎంపీటీసి మోటూరి

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళగిరి రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయంలో సందడి చేస్తున్న వీరమహిళలు. ఈ మహిళా దినోత్సవంలో కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ చిందాడ గరువు ఎంపిటీసీ మోటూరి కనకదుర్గ, పవన్ కళ్యాణ్ సేవా ట్రస్ట్ నేత మోటూరి వెంకటేశ్వరరావు, ఆయన కుటుంబీకులు పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మంగళగిరి రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన చిందాడగరువు జనసేన పార్టీ మోటూరి కనకదుర్గ వెంకటేశ్వర రావు. మనోహర్ మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున మీరు చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు.

మందమర్రి జనసేన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: మంచిర్యాల జిల్లా, మందమర్రి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మందమర్రి మార్కెట్ ఏరియాలో మహిళలతో కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాయ రమేష్ మాట్లాడుతూ... దేవతలుగా పూజించే స్త్రీలను ఈ సమాజం అత్యాచారం, అవమానం శాపమై పీడిస్తున్నాయి, సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం, సమాజంలో మహిళకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలపైన మహిళల రక్షణకే ఒక జీఓ తీసుకురావాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మహిళా మూర్తులు, బత్తుల సుజాత, గంగాభవాని, షాహిన్, నాగలక్ష్మి, సరిత, ప్రశాంతి, దివ్య, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవవేడుకలు

శతఘ్ని న్యూస్: పిడుగురాళ్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో, పార్టీ ఆఫీసు నందు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వచ్చిన జనసేన వీర మహిళలు వీర్ల లక్ష్మి, సింగంశెట్టి రమణ, షేక్ ఫాతిమా, నూతి సంధ్యారాణి లచే జనసైనికులు కేక్ కట్ చేయించి అనంతరం దుశ్శాలువతో సత్కరించారు.

మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ.. స్త్రీని శక్తి స్వరూపిణిగా భావించి కొలిచే దేశం మనదే అని.. సకల నదులు విధులు గిరులు ప్రకృతిని స్త్రీ రూపంగా భావించి గౌరవించే సనాతన సంప్రదాయం మనది అని కొనియాడారు. స్త్రీ మూర్తుల విజయాలను హర్షధ్వానాలు పలుకుతూ జరుపుకునే వేడుకే మహిళా దినోత్సవం తెలియజేశారు.

జనసేన నాయకులు పెడ కొలిమి కిరణ్ మాట్లాడుతూ.. ఈ ప్రపంచంలో మహిళ ఒక అక్కగా భార్యగా తల్లిగా అనేక విధాలుగా సేవలు అందిస్తున్నారని.. భారతదేశంలో స్త్రీ పాత్ర చాలా ప్రముఖమైనది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు భయ్యవరపు రమేష్, పెడకొలిమి కిరణ్ కుమార్, చీదెళ్ళ రాము, అడపా వెంకట్, మట్టం పరమేష్, బోనబోయిన సతీష్, బవిరిశెట్టి శ్రీకాంత్, అంబటి సాయి, మల్లెల రామాంజి, కార్తీక్, శ్రీకాంత్, ధనుష్, ఆదిత్య మొదలగు వారు పాల్గొన్నారు.

దళితుల ఆత్మ గౌరవ నిరసన దీక్షకు మద్దతు తెలిపిన రెడ్డి అప్పలనాయుడు

శతఘ్ని న్యూస్: ఏలూరు, గత 3 రోజులు గా శనివారపు పేట భూ పెత్తం దార్ల ఆగడాలపై బాధిత ఇందిరా కాలనీ దళితుల ఆత్మగౌరవ నిరసన దీక్షకు మంగళవారం ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఏదైతే భూమి కబ్జా జరిగిందో భూ బాధితులైనటువంటి దళిత సోదర సోదరీమణులు గత కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. స్పందన లేని ప్రభుత్వం స్పందనా లేని మంత్రుల మీద అధికార యంత్రాంగానికి చలనం వచ్చే విధంగా ఈరెండు రోజుల నుండి నిరసన దీక్ష కార్యక్రమాన్ని తలపెట్టిన శనివారపు పేట భూ బాధితులకు మద్దతుగా ఈరోజు జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గం నుండి వారికి మద్దతు తెలుపుతున్నాము. చెరువులుగా ఉన్నటువంటి భూమిని కొనుగోలు చేసి ఇళ్ళస్థలాలకు ఇవ్వడమే ఒక పెద్ద నేరం. అక్కడ ఉన్నటువంటి ఆ ల్యాండ్ ను ఖరీదు చేసి ఇళ్ళ స్థలాలకు ఇచ్చినప్పుడు అక్కడ ఎవరైతే పేదవారు ఉన్నారో ఆ పరిసర ప్రాంతాల్లోని ఎస్సీ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ లు ఉన్నత వర్గాల్లోని పేద వర్గాలు వారందరికీ అక్కడ ఆసరా కల్పించే బాధ్యత పూర్తిగా మంత్రి మీదే ఉంది. ఈరోజు ఏవిధంగా ఉందంటే ఏలూరు నియోజకవర్గంలో మంత్రి యొక్క పరిపాలన పేదవారు ఎవరు కూడా ఏలూరు నగరంలో ఉండడానికి వీలు లేదన్నట్లుగా ఎద్దేవా చేశారు.. పేదవారు అందరూ కూడా ఊరికి దూరంగా ఉండాలి. మేం ఇచ్చేటువంటి పేదవారికి 45 గజాల సెంటు భూమి స్థలాన్ని ఊరికి పది నుండి ఇరవై కిలోమీటర్ల దూరంలోనే ఇస్తాం, అక్కడ మాత్రమే ఇస్తాం, లేదంటే ఊరి నుండి వెలివేస్తాం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.

ఏలూరు నియోజకవర్గంలో 30 వేల మంది మీద మీకు ఈ వివక్షత ఎందుకు ??

ఈ పేద ప్రజలు మీకు ఓట్లు వేయలేదా ??

మంత్రి గారు (ఆళ్ళనాని) మీ ఇంటి వెనుక భాగంలోని దళిత సోదరులను కూడా పట్టించుకోండి.. ఎందుకు ఈ వివక్ష ??

అందరికీ ఇళ్ళు ఇచ్చినప్పుడు ఆ స్థలంలోనే ఫ్లాట్లు ఇచ్చినప్పుడు ఇక్కడ ఉన్న 50,60 మంది మీకు ఎక్కువయ్యారా??

ఈరోజు ప్రభుత్వం గానీ డిప్యూటీ సీఎం గానీ పదవులు అనుభవిస్తున్న ఇతర నాయకులు గానీ వీరందరూ ఓట్లు వేస్తేనే కదా మీరందరూ ఎన్నుకోబడ్డారు.

మీ నాయకులు ఆత్మవిమర్శ చేసుకుంటే మంచిది. మొద్దు నిద్ర నుండి లేచి ఇప్పటికైనా సుపరిపాలన అందించండి అని నిలదీశారు. ఇప్పటికైనా మీరు ఈ దళిత సోదరుల పట్ల వివక్షత చూపరాదని కోరారు. వీళ్ళని ఊరి నుండి దూరంగా పంపించడం చాలా దుర్మార్గమైన, ఘోరమైన చర్యగా మేం భావిస్తున్నాం ఖండిస్తున్నాం. అక్కడే స్థానికంగా పాకలు వేసుకున్న దళిత సోదరులు బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలు ఎవరైతే ఉన్నారో వారికి తక్షణమే ఇళ్ళను ఇవ్వండి. మీరు తీసుకు వచ్చిన లక్ష్మి పురాణంలోని పట్టా ఏదైతే ఉన్నాయో అవి అన్నీ మీరు ఈరోజున వేరే వేరే ప్రాంతాల నుండి తీసుకు వచ్చి ఇచ్చారు కనుక దాని మీద మేం ఏం మాట్లాడుకోదలచుకోవడం లేదు. ఎందుకంటే ఈ ఊరిలో 600 మందికి ఫ్లాట్లు ఇచ్చినప్పుడు ఇచ్చిన వారిని దూరంగా పంపడం చాలా దుర్మార్గమైన చర్య అని మేం ఖండిస్తున్నాం. అలాగే జిల్లా యంత్రాంగం మరియు రెవెన్యూ వారికి తెలియజేస్తున్నాము. భూమి కబ్జా చేయకూడదు అని సుప్రీంకోర్టు లో ఉంది కదా. ఇళ్ళ స్థలాలు చెరువులో ఇవ్వకూడదు అని అనేక రకాలైన చట్టాలు జీవోలు ఉండగా మీరు ఏ రకంగా కబ్జాలు చేయిస్తున్నారు అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్.సి.నాయకులు నూకపెయ్యా కార్తిక్, శ్యాంప్రసాద్, మత్తే బాబీ, అగస్త్యన్, గొల్లా నరేష్, కోలామణి, ఏలూరు జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, మండల అధ్యక్షుడు వీరంకి పండు, మండల ఉపాధ్యక్షుడు సుందరనీడి వెంకట దుర్గా ప్రసాద్, జాయింట్ సెక్రటరీ ఎట్రించి ధర్మేంద్ర, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, నాయకులు సుందరనీడి శివ శంకర్, తోట దుర్గా ప్రసాద్, తోట రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 09 మార్చి 2022

వరంగల్ జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

★ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జీ ఆకుల సుమన్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించబడిన "అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు"

శతఘ్ని న్యూస్: వరంగల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ని పురస్కరించుకొని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను గ్రేటర్ అధ్యక్షుడు భైరి వంశీ కృష్ణ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరమహిళల చేత కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మరియు నర్సంపేట నియోజకవర్గ నాయకులు మేరుగు. శివ కోటీ యాదవ్ మాట్లాడుతూ... మహిళా దినోత్సవం అనునది కార్మిక ఉద్యమం నుంచి పుట్టింది అని, మహిళలు నేటి సమాజంలో ఆత్మగౌరవంతో, స్వశక్తితో ఉన్నత శిఖరాలకి చేరుకుంటు రంగం ఏదీ అయిన, కష్టం ఎంతైనా పురుషులకి తామేమీ తీసిపోమనీ స్త్రీ శక్తిని చాటుతున్నారన్నారు. భారత దేశానికి తొలి ప్రధాన మంత్రి "ఇందిరాగాంధీ", భారత దేశ చరిత్రలో రాజ్యాలను ఏలిన "రాణి రుద్రమదేవి", భారత దేశం నుంచి అంతరిక్షంలోకి అడుగు పెట్టిన మొట్ట మొదటి మహిళా "కల్పన చావ్లా" వంటి ఎంతో మంది మహిళలు దేశానికే స్ఫూర్తి దాయకం అన్నారు. అలాగే జన సేన పార్టీ మహిళ అభ్యున్నతికి వారి రాజకీయ, ఆర్థిక, సాంఘిక రంగాల్లో సమాన హోదా అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తుంది అని, మహిళల ప్రగతి.. మన దేశ అభివృద్ధి అన్నారు..ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షులు తాళ్లపెల్లి బాలు గౌడ్, కార్యదర్శి, శేషాద్రి సందీప్, యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబెర్ వస్కులా నిఖిల్ చోప్రా, వరంగల్ జిల్లా నాయకులు గోపు నవీన్, మనోజ్, అనిల్, దయాకర్, కుమార్, శివ, అనుదీప్, వీరమహిళలు స్వప్న, అనిత, ఆశజ్యోతి, సుమలత మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం జనసేన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

★స్త్రీ లేకపోతే జననం లేదు
★స్త్రీ లేకపోతే సృష్టి లేదు
★స్త్రీ లేకపోతే గమనం లేదు

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ అధ్యక్షులు నియోజకవర్గ కన్వీనర్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జనసేన పట్టణ అధ్యక్షులు వర్తన పల్లి కాశి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభసందర్భంగా ఈరోజు ఏదైతే ప్రతిభావంతుల విద్యార్థులు ఉన్నారో వారిని సన్మానించి అభినందన జ్ఞాపికలు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో అడబాల నారాయణ మూర్తి, యంత్రపాటి రాజు, మద్దాల మనికుమార్, ముఖేష్, చాపల రమేష్, పుళ్ళ బాబీ, నాని, గుండుమోగుల సురేష్, వల్లూరి పల్లి దంగేటి మోహన్, అడపా జమున, వేజ్జు రత్న కుమారి, సోమలమ్మ పాల్గొన్నారు.

అయినవిల్లి జనసేన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: పి.గన్నవరం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలంలో గుర్రాల రాంబాబు అధ్యక్షతన అయినవిల్లి మండలం జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు సానబోయిన నాగ సీత ప్రత్యూష(ఉష) కొండుకుదురు పోతుకూరు ఎంపీటీసీ సభ్యులు గుర్రాల రమాదేవి, విలస ఎంపీటీసీ సభ్యులు కుప్పాల ఈశ్వర్, పంచాయితీ మెంబర్ కర్రి శైలజ, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి అయినవిల్లి మండలం సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ద్వారపూడి రోడ్డు కోసం జనసేన దీక్ష

★కలెక్టరు మాటకు కూడా విలువ లేదు.
★అన్నంలో దుమ్ము ఎగిరి పడుతున్నా చలనం లేదు.

శతఘ్ని న్యూస్: మండపేట, నాలుగేళ్లుగా మండపేట ద్వారపూడి రహదారి దుస్థితి కోసం రాష్ట్ర ప్రజలకు తెలియనిది కాదు. రోడ్డు అధ్వాన్న స్థితిని ప్రజలు ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వానికి అనేక రూపాల్లో ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు చేసి చేసి అలసి పోయారు. ఇదే రోడ్డు బాగుచేయలని కొంతమంది సామాజిక కార్యకర్తలు రాష్ట్రపతి, కేంద్ర రహదారుల శాఖ కార్యాలయాలకు కూడా ఆన్ లైన్ ద్వారా విజ్ఞాపన పత్రాలు చెరవేసిన సందర్భాలు సైతం లేకపోలేదు. అయా సందర్భాల్లో ఢిల్లీ నుండి వచ్చిన ఒత్తిళ్లకు అధికారులు నామ మాత్రంగా మాత్రమే స్పందించి మమ అనిపించుకున్నారు. ఇదే బాటలో స్థానిక ప్రజా ప్రతినిధి కూడా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు. ప్రజలు, ప్రయాణికులు, వాహన దారులు సోషల్ మీడియాలో పెట్టే చివాట్లకు మెలకువ వచ్చి అప్పటికప్పుడు రూ 57 లక్షల నిధులతో కంకర బూడిదతో భారీ గోతులు పూడ్చి చేతులు దులుపుకున్నారు. ప్రజలేమై పోతే మాకేంటి అన్న విధంగా ఇక్కడి నాయకుల తీరు ఉందని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్న ఎంత మాత్రం చలనం లేక పోవడం ఆశ్చర్యకరంగా ఉందని సీనియర్ సిటిజన్స్ పేర్కొంటున్నారు.

ఈ నేపథ్యంలో ప్రజల కోసం ప్రజల కష్టాలను తమ కష్టంగా భావించి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న జనసేన పార్టీ ఆది నుండి రోడ్డు కోసం ప్రభుత్వానికి తన గళం వినిపిస్తూనే ఉంది. రోడ్డు పరిస్థితి మెరుగు పరచాలని కోరుతూ జనసేన పార్టీ తరపున ఆ పార్టీ మండల కన్వీనర్ కుంచే దుర్గా ప్రసాద్ గత 20 రోజుల క్రితం జిల్లా కలెక్టరును కలిసి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను పిలిచి తక్షణమే బీటీ రోడ్డు నిర్మించాలని 20 రోజుల్లో పని పూర్తి చేసి నాకు తెలియ పరచాలని కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడంతో కుంచే దుర్గా ప్రసాద్ లేని పక్షంలో తాను నిరాహార దీక్ష చేస్తానని కలెక్టరు ముందే ఆయన తెగేసి చెప్పారు.

ఈ నేపథ్యంలో ఇచ్చిన మాట అధికారులు నిలబెట్టు కోలేక పోయారు. కలెక్టర్ ఎదురుగానే నిరాహార దీక్ష చేస్తానని సవాల్ విసిరిన ప్రసాద్ మాట ప్రకారం ఆర్ అండ్ బి అధికారుల తీరుకు నిరసనగా సోమవారం ఇప్పనపాడు గ్రామంలో గ్రామ ప్రజలతో కలిసి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని అనుసంధానిస్తూ వెళ్లే మండపేట ద్వారపూడి రోడ్డు దుస్థితిని మళ్లీ తెర మీదకు తెచ్చారు. ఈ రోడ్డు నిర్మించడానికి అధికారులు టెండర్లకు ఆహ్వానిస్తునే ఉన్నారన్నారు. ఏడాదిన్నర కాలంగా గ్రామ ఫోన్ రికార్డింగ్ లా అధికారులు ఇదే మాట చెప్పడం సిగ్గుగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు. గుత్తేదారు టెండర్లకు రాకపోతే అధికారులే చొరవ తీసుకుని యుద్ద ప్రాతిపదికన రోడ్డు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోక పోవడం దారుణంగా ఉందని విమర్శించారు. పైగా రోడ్డు సమస్య పరిష్కారం అయిందని గ్రీవెన్స్ ద్వారా తనకు మెసేజ్ చేయడం ఆశ్చర్యకరంగా అనిపించిందన్నారు. రోడ్డు విషయంలో ఎందుకింత జాప్యం జరుగుతోందో అర్థం కావడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.
సాక్ష్యాత్తు కలెక్టరు మాటకు కూడా ఆర్ అండ్ బి అధికారులు విలువ ఇవ్వకపోవడం వెనుక అంతర్యం అంతుపట్టడం లేదన్నారు. కొన్ని నెలల క్రితం రూ 57 లక్షలతో బూడిద కొట్టి పోయారని నిధులన్నీ బూడిద పాలయ్యాయే ఫలితం మాత్రం లేదన్నారు. రహదారి వెంట వెళ్ళే వాహనాల రాక పోకలకు దుమ్ము దట్టంగా గాలిలో కలిసి తద్వారా ఇళ్లల్లోకి వచ్చి పడుతుందన్నారు. తినే ఆహార పదార్థాల్లో కూడా దుమ్ము పడి అన్నం తింటుంటే నోటికి హితవు కాని పరిస్థితుల్లో ఇప్పనపాడు ప్రజలు జీవనం సాగిస్తున్నారని వివరించారు. ఇటువంటి దయనీయ పరిస్థితులు నెలకొన్నా ప్రజాప్రతినిధులు గాని అధికారులు గాని నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని దుమ్మెత్తి పోశారు. దుమ్ము, ధూళి పడిన ఆహార పదార్థాలు తింటూ ఎంత కాలం జీవించాలని ప్రశ్నించారు. ప్రజలు ఆరోగ్యకరంగా, సంతోషంగా ఉంటేనే ప్రభుత్వాలను గుర్తుపెట్టు కుంటారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరగాలని హితవు పలికారు. ప్రభుత్వ తీరు తెన్నులు ఇదే విధంగా ఉంటే భవిష్యత్తులో ఎదుర్కోబోయే పరిణామాలకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మొద్దు నిద్రలోంచి లేచి ప్రజల సమస్యలు పరిష్కరిస్తే మంచిదని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 09 మార్చి 2022



రాప్తాడులో జనసేన ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: రాప్తాడు, నియోజకవర్గంలోని పాముురాయి కళ్యాణ మండపంలో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షులు గంట రామాంజి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యక్రమాల కార్యదర్శి భవానీ రవికుమార్, రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు టి.సి. వరుణ్ మాట్లాడుతూ కార్యకర్తల శ్రేయస్సు కొరకే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లోతుగా ఆలోచించి 500 రూపాయలతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే జనసేన పార్టీ కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందులు పడకూడదని దూరదృష్టితో ఇన్సూరెన్స్ తో కూడిన సభ్యత్వ నమోదు పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ని సీఎం గా చేయాలన్నదే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ధ్యేయంగా పని చేయాలన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి చూపిస్తామన్నారు. అలాగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు మార్చి 14న పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, కార్యదర్శులు సంజీవ రాయుడు, రాపాధనుంజయ్, కిరణ్ కుమార్, నారాయణ స్వామి (కోడిమీ) మండల అధ్యక్షులు, వీరమహిళలు మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

కావలి రవికుమార్ కుటుంబాన్ని పరామర్శించిన టి.సి.వరుణ్

శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లా, గుంతకల్ నియోజకవర్గం, గుంతకల్ పట్టణం. 2019 నుండి జనసేన పార్టీ కార్యక్రమాలులో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన జనసైనికుడు కావాలి రవికుమార్ అస్వస్థతకు గురై హఠాత్తుగా కొన్ని రోజుల క్రితం చనిపోయిన విషయాన్ని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ మరియు స్థానిక నాయకులు బండి శేఖర్ ద్వారా తెలుసుకున్న అధ్యక్షులు టి.సి వరుణ్ జిల్లా పర్యటన భాగంగా గుంతకల్ నియోజకవర్గ పర్యటనలో ఉన్నప్పుడు స్వయానా అమరుడైన కావలి రవి కుమార్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి అతి చిన్న వయసులోనే మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన నిస్వార్థ జనసైనికుడు కావలి రవికుమార్ గారి కుటుంబానికి పార్టీ ఏదో రకంగా భవిష్యత్తులో అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి కష్టమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కార్యకర్తలకు అండగా ఉండాలని కొణిదెల పవన్ కళ్యాణ్ "క్రియాశీలక సభ్యత్వ" కార్యక్రమాన్ని చేపట్టారు కావున ప్రతి ఒక్క జనసైనికుడు కుటుంబ భద్రతను దృష్టిలో ఉంచుకుని సభ్యత్వ నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

క్రికెటర్ రషీద్ కు జనసేనాని ఆర్థిక సాయం

★అండర్-19 క్రికెట్ వైస్ కెప్టెన్ షేక్ రషీద్ కు రూ.2,00,000/-లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: గుంటూరులో రషీద్ నివాసానికి వెళ్లి చెక్కును తన తరపున అందజేయాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబుకి జనసేనాని పవన్ కళ్యాణ్ సూచించారు. "పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్" ఛారిటబుల్ ట్రస్ట్ నుండి సాయం. త్వరలోనే క్రికెటర్ రషీద్ ను కలుస్తానని తెలిపారు. అనంతరం ఈ నెల 14వ తేదీన ఇప్పటం వేదికగా జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ ఏర్పాట్ల పై చర్చించారు.

జనసేన పార్టీ ఆవిర్భావ సభకు తరలి రండి: కటికం అంకారావు

శతఘ్ని న్యూస్: పల్నాడు, మార్చి 14న జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు పల్నాడు నుంచి వేలాదిగా తరలి రావాలని, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కటికం అంకారావు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14న మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం, ఇప్పటం గ్రామంలో, జరగబోయే సభ తరువాత రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ భవిష్యత్ కార్యాచరణ, జనసేన పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే అంశాలపై సభావేదికగా పవన్ కళ్యాణ్ మాట్లాడతారని ఆయన తెలియజేశారు. సభా ప్రాంగణం ఏర్పాట్లు అన్నీ చురుగ్గా జరుగుతున్నాయని, 26 ఎకరాలలో మీటింగ్ నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఆవిర్భావ సభకు సంబంధించి,12 కమిటీల నియామకం జరిగాయని ఆయన తెలిపారు. సభ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులందరు పవన్ వైపు మొగ్గు చూపుతారని, ఆయన ధీమా వ్యక్తం చేశారు. పల్నాడు వ్యాప్తంగా ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, వేలాదిగా మీటింగ్ తరలిరావాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి మణి, అజీస్, ప్రసాద్, కోటేశ్వరరావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

డోర్ టూ డోర్ కంటి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

శతఘ్ని న్యూస్: గాజువాక నియోజకవర్గం 64వ వార్డు, యారాడ గ్రామంలో ఎస్.ఏ ఎల్.పీ.జీ వారి ఆర్థిక సహాయంతో శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో యారాడ గ్రామ ప్రజల కొరకు డోర్ టూ డోర్ కంటి స్క్రీనింగ్ ప్రాజెక్టు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి, ఎస్.ఏ ఎల్.పీ.జీ సీఈఓ సంజయ్ గుహా, శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొని.. వరుసగా 10 రోజులు పాటు జరిగే డోర్ టూ డోర్ కంటి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో శంకర్ ఫౌండేషన్ ప్రతినిదులు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొనటం జరిగింది.

దశావతార వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వీరమహిళలు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ మహిళా విభాగం రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత నంబూరి గ్రామంలో వెలసిన దశావతార వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని అనంతరం మంగళగిరి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పసుపులేటి పద్మావతి, అనంతపురం జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శులు, వీర మహిళలు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 09 మార్చి 2022

కొమ్మురి కోటేశ్వరరావుకి నివాళులర్పించిన జనసేన

శతఘ్ని న్యూస్: ఇబ్రహీంపట్నం మండలం కేతన కొండలో మరణించిన కొమ్మురి కోటేశ్వరరావు కి (సిమెంట్ షాపు) నివాళులు అర్పించిన మైలవరం నియోజకవర్గం ఇన్ ఛార్జ్ జనసేన పార్టీ అధికార ప్రతి నిధి అక్కల రామ మోహన రావు (గాంధి) మరియు మండలం నాయకులు పోలి శేటి తేజ,నాగబాబు, కృష్ణ, కొమ్మురి వెంకట స్వామి, హనుమంతు, తిరుపతి రావు, ఆకుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యత్వం జనసైనికులకు గొప్ప వరం: రాహుల్ సాగర్

శతఘ్ని న్యూస్: ఎమ్మిగనూర్, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం పార్టీ కార్యకర్తలకు గొప్ప వరం అని జనసేన పార్టీ ఎమ్మిగనూర్ నియోజకవర్గ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ సాగర్ మాట్లాడుతూ... దేశ చరిత్రలో ఏ పార్టీ తన కార్యకర్తలకు ఇవ్వలేని భరోసా ఇచ్చిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. క్రియాశీలక సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ గెలుపు కోసం అనునిత్యం కృషి చేయాలని రాబోయే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో జనసేన జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

దూదేకుల శ్రీనుకు అభినందనలు

శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా కార్యనిర్వాహక కమిటీ మెంబర్ గా ఎన్నికైన దూదేకుల శ్రీనుకు గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల ఖాసీం సైదా మాట్లాడుతూ.. జనసేన పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, పార్టీలో స్థానం దొరుకుతుందని అనటానికి ఇదే నిదర్శనం అని అన్నారు. దుదేకుల శ్రీను మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సభలు గుంటూరు జిల్లాలో ఎక్కడ నిర్వహించినా.. నా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలిపారు. ముస్లిం మైనార్టీలకు అండగా ఉండే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని ఆయన అన్నారు. నన్ను నమ్మి ఈ కమిటీలో పదవి అందజేసిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు, కార్య నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణ శివ శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థిని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్న జనసేన

శతఘ్ని న్యూస్: మధిర నియోజకవర్గం జనసేన పార్టీ విద్యార్థి విభాగం నాయకులు వేముల వినయ్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులకు మీరు చదువుతున్న ప్రైవేట్ లేదా ప్రభుత్వ స్కూల్ లో కానీ కాలేజ్ లో కానీ మీకు ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా, ఎటువంటి ఇబ్బందులకు గురిఅయిన ఈ నెంబర్ కు 8688635552 వాట్సాప్ ద్వారా లేదా ఫోన్ చేసి తెలియచేయవచ్చు అని అన్నారు. ఆ సమస్యలను క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్ళి సమస్య పరిష్కారానికి జనసేన విద్యార్థి విభాగం పోరాటం చేసి సమస్యకు పరిష్కారం చూపుతుందని తెలియజేసారు.